

# గులాబిముల్లు

జి. హనుమంతరావు

మధ్య దారిలా వేసిన సిమెంటు పేవ్‌మెంటుకి రెండు వైపులా రెండు లాన్లలోనూ మధ్యగా రెండు సైప్రస్ చెట్లు. ముందు వరండా చుట్టూ దారికి రెండు వైపులా కుండీల్లో క్రోటన్సు. నిరాడంబరంగా, అందంగా ఉంది యార్డు, ముందు గుమ్మం మీద మనిషిడే గీసిన "చిరయాత్రికుడు" వర్ణ చిత్రం చక్కటి ఫ్రేంతో వేళ్లాడుతోంది. కిటికీలకి, గుమ్మానికి నీలిరంగు తెరలు అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి.

డ్రాయింగు రూం కాకుండా మూడు గదులు, బాత్, టాయిలెట్ వగైరా, వెనక యార్డులో మల్లె పందిరి, నైట్‌క్వీన్, గులాబీలు, డ్రాయింగు రూం గోడలు, సీలింగు, ఆకాశం రంగు డిస్టెంపర్ కొట్టి ఉన్నాయి. గది నిండా బాగా ఫ్రెంచి పాలిష్ రుద్దిన రోజ్ ఉడ్ ఫర్నిచర్, ప్లాస్టిక్ కవర్లు, పూల వాజ్‌లు. మూడు గోడల్నీ యెత్తుగా భాక్రా, చంబల్ ప్రాజెక్టుల వర్ణ చిత్రాలు తగిలించి ఉన్నాయి. మరో గోడని అజంతా ఫ్రెస్కోల తాలూకు పన్నెండు పేజీల కాలెండరు. రాక్ నిండా అయిదారు వందల పుస్తకాలు తెలుగు, ఇంగ్లీషు సాహిత్యాల ప్రతినిధులనతగినవి.

బాబాయి వెళ్లేప్పటికి రాత్రి యెనిమిది కావస్తోంది. బయట లాన్లో రెండు పేంకుర్చీలు, టీపాయ్ వేసి ఉన్నాయి. ట్యూబ్‌లైటు కాంతుల్లో డ్రాయింగ్ రూం నీలిగోడలు మరీ కాంతి వంతంగా కనిపిస్తున్నాయి. లివింగ్ రూంలో, జీరో కాండిల్ బల్బు కాంతిలో రేడియో సన్నగా తగ్గించి వింటున్నాడతను. ఆ ఇంట్లో అతను ఒక్కడే. నౌకరు ప్రొద్దున్నే వచ్చి రాత్రి ఎనిమిదింటి దాకా ఉండి కావాల్సిన పన్నీ అమర్చి పోతూంటాడు.

ఆ ఇల్లొక స్వప్న సీమ, దానికి రాజు అతను! నిజం చెప్పాలంటే బాబాయికి అసూయ పుట్టిందట!

ఉష జడని మెలిపెడ్తూ తమాషాగా నవ్వుకుంది.

అసలు గొడవ, బాబాయి ఒక ఆర్టిస్టు. ఆయనకి దేన్ని చూసినా కళాదృష్టి తప్పించి మరోదృష్టి ఉండదు. మామూలు పరిసరాలే మరోలా కనబడతాయి. ముఖ్యంగా మనం మంచి అభిప్రాయంతో వెళ్ళినప్పుడు మనకళ్ళకి రంగుటద్దాలు తగిలించినట్టవుతుంది. ఆ తర్వాత ఏం చూసినా అన్నీ మన ఆలోచనల ఫ్రేంలోకి ఇమిడి పోతాయి.

కొంత అతిశయోక్తి ఉన్నా మొత్తానికి అబ్బాయి రసికుడు అన్న మాట! పక్క మీద మల్లెపూలు జల్లుకోడం, బట్టల్నీ, వంటినీ సెంట్లు పూసుకోడం కూడా ఉందేమో! ఉష నవ్వుకుంటూ మనసులో ఒక రూపాన్ని చిత్రించుకుంది.

వెన్నెల. కొండ మీద విశాలమైన పరిసరాల్లో చిన్న అందమైన ఇల్లు. పడక గదిలో జీరోవాల్టు బల్బు తప్పించి ఇల్లంతా చీకటి. నైట్‌క్వీన్ మల్లె వాసనలు కలిసి పోయి ఒకటి తర్వాత ఒకటి చల్ల గాలి కెరటాలమీద తేలివస్తూంటాయి. రేడియోలో తలత్‌మహమూద్ ఒకటే తీయగా సన్నగా వినిపిస్తూంది. లాన్లో పేం కుర్చీలో సాగిలబడి అతను ఒక్కడూ, సిల్కు లాల్చీ, పైజామా గాలి అలలకి కదులుతూంటాయి. నిశ్శబ్దం.

ఎలా ఉంది ఆ దృశ్యం?

సినిమాపెట్లాగుంది! కాని అతని గురించి విన్నదంతా నిజమైతే అలాగే ఉండాలి మరి! పెద్ద చదువు, మంచి ఉద్యోగం, ఉన్నదనుభవించడానికి తగిన లక్షణాలు, నేర్పు ఉన్నప్పుడు జీవితం కలగా మారిపోవడంలో ఆశ్చర్యం లేదు.

* * *

ఆ సాయంకాలం అతను వస్తాడు. అతనికి మామూలు రకం పెళ్లి చూపుల్లో నమ్మకం లేదుట. పది మంది చుట్టూ కూర్చుని వింతగా చూస్తోంటే అతను గాని ఆమె గాని మామూలుగా ఉండలేరు గాబట్టి అతను, ఆమె ఇద్దరే కొద్దిసేపు దూరంగా ఉండాలన్నాడు. ఉష మొదట్లో కొంచెం ఇబ్బంది పడ్డా చివరికి వప్పుకుంది.

అతని వ్యక్తిత్వంతో పోల్చి చూసుకున్నప్పుడు తను హీనంగా అనిపిస్తే భయపడాలి గాని, తనలో ఏ లోపం లేనప్పుడు, ఇలాంటి 'చూపులు' చాలా భరించవచ్చు. చిన్నప్పట్నుంచి ఆమెకి అందాలరాణి అని పేరు. పెద్దయాక చుట్టాలన్న వాళ్లంతా ఆమెకి తగిన వాడెవడై ఉంటాడని వూహాగానాలు చేసి, వూరుకోక వెతకడం ప్రారంభించటం ఒక విధంగా ఆమె ఖ్యాతికి బుజువు. మామూలు కన్నా యెక్కువే చదివింది. కాలేజిలో కొందరు రసపిపాస యెక్కువవున్న అబ్బాయిలు ఆమె పేరుతో నాయికల్ని సృష్టించి కథలు, పాటలు రాసి పేరు తెచ్చుకున్నారు గూడా. వేదిక లెక్కి ఉపన్యాసాలియ్యడం రాక పోయినా శ్రావ్యంగా పాడగలదు. ఆధునిక సినిమా వలపు పాటల్నించి పాతకాలం కృతులు, కీర్తనలు దాకా చాలా వచ్చు. వీటన్నిటినీ మించి ముఖ్యమైనది, అతన్ని పందరూపాయల నోట్లతో తూచి కొనగల డబ్బుంది నాన్నకి. ఆమె ఒక్కతే కూతురు.

సాయంకాలం వరకు ఉష వూహాగానాలు చేస్తూనే ఉంది. అతనెలా తయారయి వస్తాడు, ఏం మాట్లాడతాడు. ఏం సమాధానాలు ఎలా చెప్పాలి, సింపిల్‌గా కనబడితే మంచిదా, కాస్త యెక్కువగా ముస్తాబవడమా, అతనికేది ఇష్టం, ఏ పాట పాడాలి— ఇవన్నీ నరయిన సమాధానాలు దొరకని ప్రశ్నలు. ఎంత ఆలోచించినా తెగింపు ఉండదు. చివరి క్షణం వరకు ఆమెలో ఆమెకే ఖచ్చితమైన అంగీకారం కుదర లేదు.

తన అందాన్ని చూడగానే అతను ముగ్ధుడవుతాడు. ఆ తర్వాత తన పాట అతన్ని ఈ లోకానికి చాలా దూరం తీసుకు వెళ్తుంది. లోకంలో తన లాంటి, తనతో సాటయిన వాళ్లు ఇంకా చాలా మంది ఉన్నారని అతనికి తెలిసిరావాలి! ఉష ఏమేమిటో వూహించుకుంటోంది. అతని ముందు తను తక్కువగా అనిపించుకోకుండా ఉండాలంటే తన ఔన్నత్యాన్ని తను బుజువు చేసుకోవాలి.

కారు అతనికోసం హోటలుకి వెళ్లింది. మేడ మీద కిటికీ తలుపులు ఓరగా మూసి నిలబడ్డారు, ఉషా, ఉమా. ప్రతిక్షణం ఆత్రుతని యెక్కువ చేస్తూంది.

కారు ఆగింది. ముందు రామం దిగాడు, ఆ తర్వాత అతను.

రావు ఆరడుగులు పొడుగు లేడు. చామనచాయ, తెల్ల పాంటు, తెల్లషర్టు, ఎర్ర నిలాన్ టై, ఎర్రబాటు— చాలా సాదాగా కనిపించాడు.


రావు లోపలికి వచ్చిన అయిదు నిమిషాలకి ఉషని కిందికి పిల్చారు. హాల్లో అతని కెదురుగా కూర్చొని అందరితో బాటు టీ వగైరా కానిచ్చింది,

పావు గంట గడిచాక అతను టైం చూశాడు. అది గుర్తయినట్లు అంతా లేచారు. అతను, రామం ముందు వెళ్లారు. వెనక అమ్మ ఏవో రహస్యంగా సలహాలు ఇస్తూంటే, ఉమ కొంటెగా నవ్వుతుంటే ఉష వెళ్లి కార్లో ముందు కూర్చుంది. అతనే డ్రైవ్ చేశాడు. కార్లో ఇంకెవరూ లేరు.

కారు కదిలింది.

ఉష నిర్లిప్తంగా అద్దంలోంచి బయటకి రోడ్డు మీదికి చూస్తోంది, బయటి వేవీ మెదడు కెక్కడం లేదు. అతనడగబోయే ప్రశ్నలన్నిటిని వూహించి, సమాధానాలు సిద్ధంగా ఉంచుకుంది. అటు నుంచి అవి రావడం తరువాయి, తిరిగి సమాధాన మివ్వడం క్షణాల మీద జరిగి పోతుంది. పాట

30 వ పేజీ చూడండి





తలంబ్రాల వేడుక.

# తమిళ వివాహం

మంత్రాన్ని పఠిస్తున్న సమయంలో, మంగళ వాద్యాలు మ్రోగుతుండగా వరుడు మాంగల్య ధారణ చేస్తాడు. వరుడు వధువును ఏడడుగుల దూరం నడిపించటాన్ని అరవంలో 'సప్తపది' అంటారు. తరువాత వరుడు వధువు చేతిని పుచ్చుకోవటం, పాణిగ్రహణం జరగటంతో అప్పటి కార్యక్రమం ముగుస్తుంది. చీకటి పడగానే వధువు 'అరుంధతి'ని చూడటం, ఆ తరువాత హోమాదులు జరపటం పరిపాటి.

సాయంత్రం వేళ ఆతిథ్యం ఉంటుంది. బంధువులూ, మిత్రులూ వచ్చి వధూవరులను ఆశీర్వదించి వెళతారు. సంగీత కాలక్షేపం కూడా కొన్ని సందర్భాలలో ఏర్పాటు చేస్తారు. వధూవరులు పందిరిలో కూర్చొని వచ్చి పోయే పెద్దలకు ముకుళిత హస్తాలతో నమస్కార్లు ఉంటారు.

ఫొటోలు, వ్యాసం :

ఎస్. రామకృష్ణ.

# గులాబీముళ్లు

19 వ పేజీ తరువాయి

పాడటమంటే ఏది పాడాలో ముందే నిర్ణయించుకొని పదిసార్లు పాడి చూసుకుంది. రావు సరసుడు గాబట్టి కృష్ణశాస్త్రి ప్రణయ కవిత్వం అంటే మోజు ఉండి ఉండాలి. వాటిలో ఒక గేయం బాగా ప్రాక్టీసు చేసింది. అయితే ఇంకా 'పరీక్ష' మొదలవలేదు. ఏ క్షణంలో మొదలవుతుందో తెలియదు. ఎక్కడికి తీసుకు వెళ్తాడు ? ఊరు బయటికా ? హోటలుకా ?

ఉష కెందుకో హిచ్‌కాక్ సినిమా చూస్తున్నప్పుడు కన్నా యెక్కువగా గుండెలు కొట్టుకుంటున్నాయి.

నాంపల్లి స్టేషను దగ్గరికి వచ్చాక కారు ఆగింది, ఒక పూల అంగడి ముందు. ఇద్దరు ముగ్గురు కుర్రాళ్ళు పూల గుత్తులు చుట్టేశారు. అనుకున్నంతా అయిందని నవ్వుకుంది ఉష.

ఒక చిన్న మల్లెదండనీ, గులాబీని కొని 'తీసుకోండి' అన్నాడు రావు.

ఉష అతనికేసి మొట్టమొదటి సారిగా కళ్లెత్తింది. అతను మొగం ఇటు తిప్పినా, ఆమెకేసి చూడ్డం లేదు. ఆ మొగంలో యేలాంటి భావం, అనుభూతి కనబడ్డంలేదు. ఉష నెమ్మదిగా అందుకొని తలలో తురుముకుంది.

ఆ తర్వాత కారు వేగం పుంజుకుని కదిలి గార్డెన్సులో వాలిపోయింది. అంత మంది జనంలో ఇద్దరూ కూర్చొని మాట్లాడుకోడానికి అవకాశ మెక్కడుంటుందో బోధ పడలేదు ఉషకి. వాళ్ళందరి మధ్య ఏమి పాడాలి ? అలా కిక్కిరిసిన నవ్వు, గుబుర్ల చాటున కొంత మెరుగు. ఉష తనలో తానే ఏకాంతం ఎక్కడ వీలవుతుందో ఎన్నుకోసాగింది.

జూ పక్క కఫే ముందు ఆపాడతను. ఆ తర్వాత అటు తిరిగి వచ్చి తలుపు తెరిచాడు. ఆమె దిగింది. ఇద్దరూ లోపలికి నడిచారు. లోపల కుటుంబాలకి ఏర్పాటయిన గదిలో వాళ్లిద్దరే.

"ఏం తీసుకుంటారు ?"— గౌరవం కోసం చేర్చిన 'రు' తప్పించి అతనడిగే పద్ధతి చాలా మామూలుగా ఎవరో స్నేహితుణ్ణో లేక భార్యనో అడిగినట్టుంది.

ఆమె సమాధాన మేం ఇవ్వలేదు.

అతనే యేదో ఆర్డరిచ్చాడు.

జేరర్ రోజ్ మిల్క్ గ్లాసులు తెచ్చేలోపల అతను గోడ మీద క్యాలెండరు కొప్పుకేసి అదేపనిగా చూశాడు. ఒకటి రెండు సార్లు కనుకొనల్నుంచి చూసింది ఉష. అతని మొగంలో యేలాంటి ఉద్రేకం లేకుండా అంతకన్నా జరగాల్సిందేం లేదన్నట్టు ప్రశాంతంగా ఉంది.

తాగడం అయ్యాక, 'వెళ్దామా ?' అన్నాడతను లేచి. ఉష లేచింది. ఇద్దరూ బయటికి వచ్చారు.

కారు జూపార్కు గేటు బయటికి వచ్చి అసెంబ్లీ ముందు నుంచి పోసాగింది. ఇదంతా తనని స్త్రీమితపర్చడానికి చేసిన కార్యక్రమం, ఇంక పైన మాట్లాడతాడు అనుకొంది ఉష.

లక్డీకాపూల్, సెక్రటేరియట్ మీంచి తిరిగి వెనక్కి మళ్లింది కారు.

"ఏమన్నా అడగాల నుందా ?" అడిగాడతను.

ఉష తల అడ్డంగా వూపింది.

కారు ఇంటి ముందు ఆగింది.

ఉష దిగివచ్చి తిన్నగా పడక గదిలో జేరింది. తల్లి, ఉమ పక్కన జేరారు.

"ఏమయిందే ?" అడిగింది ఉమ.

"ఏం జరిగిందే ?" అంది అమ్మ.

"మల్లెపూలు కొనడం, రోజ్ మిల్క్ తాగడం తప్పించి, అయింది, జరిగింది యేం లేదు !" ఉష నవ్వింది. ఆ నవ్వులో పేలవం, ఆ స్వరంలో ధ్వనించిన విసుగు మిగతా ఇద్దర్నీ అనుమానంలో ముంచేసింది.

అతను వెళ్లిపోయాడు.

"ఏం జరిగిందే అసలు ?" ఉమ గుచ్చి గుచ్చి అడిగింది కాసేపాగి.

"చెబుతున్నాగా ! కారు ఈ రోడ్డు వెంట వెళ్లి ఆ రోడ్డంట తిరిగి వచ్చింది. మధ్యలో రెండు చోట్ల ఆగింది. ఒక చోట మల్లెదండ కొనివ్వడం, రెండో చోట రోజ్ మిల్క్ చేరోకటి తాగడం అయింది, అంతే !"

ఇంటికి వెళ్ళేంటే ఉమకి, ఉషతో విరుత్సాహం, నిరాశ చాలా లోతున వేళ్ళానినట్లు అనిపించింది. ఉషని విన్నవ్వట్నుంచి ఎరిగుండడం మూలాన ఆమె బాగా అర్థమవుతుంది ఉమకి. ★